COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్ధం/ప్రసారార్ధం :

విజయవాడ,
తేది : 22 జనవరి, 2022.

## కృష్ణపట్నం థర్మల్ ప్లాంటును ప్రభుత్వమే నిర్వహించాలి

కృష్ణపట్నం పారిశ్రామిక ప్రాంతం నేలటూరులో ప్రభుత్వ రంగంలో ఏ.పి.జెన్‌కో సారధ్యంలో నడుస్తున్న థర్మల్ విద్యుత్ ప్లాంటును 25 సంవత్సరాలపాటు లీజు ఇచ్చే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ప్రభుత్వ రంగంలో నడుస్తున్న ఈ ప్లాంటును నష్టాలలో ఉందనే సాకుతో కారుచౌకగా ప్రయివేటువారికి అప్పగించడం గర్హనీయం. ఈ ప్లాంటును లీజుకు ఇవ్వడమంటే ఆచరణలో కార్పొరేట్లకు కట్టబెట్టడమే. నష్టాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టడం కాకుండా ప్రయివేటుకు కట్టబెట్టాలనడం ఇంట్లో ఎలుకలున్నాయని ఇల్లు తగలబెట్టుకున్న చందమే అవుతుంది. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు ముఖ్యంగా కాంట్రాక్టు కార్మికులు, నిర్వాసితుల జీవితాలు రోడ్డున పడతాయి. వేలాది ఎకరాలు ఇచ్చి ఊర్లకు ఊర్లు ఖాళీ చేసి నిర్వాసితుల త్యాగానికి అర్థం లేకుండా పోతుంది. ఇటువంటి ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి